


## మరియపురంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 12, మార్చి 2026 16 పేజీలు




2 లో..

# క్రమ శిక్షణతోనే.. విజయం

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

లక్ష్యంతో ఉన్నత శిఖరాలు చేరాలని విద్యార్థులకు సూచన

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ములుగు జిల్లా క్రైమ్, బ్యూరో ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యంతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. అలాగే విద్యార్థుల అభివృద్ధి కోసం సేవలు అందిస్తున్న వంశీ రెడ్డి ఫౌండేషన్ కార్యకలాపాలు ప్రశంసనీయమని అన్నారు.

బుధవారం ములుగు జిల్లా బండారుపల్లి గురుకుల పాఠశాలలో వంశీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలను సమర్థంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల జీవితంలో 10వ తరగతి మొదటి మెట్టు కావడంతో ప్రస్తుతం ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో చదువుకుంటే తప్పకుండా విజయం సాధించవచ్చని పేర్కొన్నారు.

సామాన్యులకు భారమైన ధరల పెంపు

ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందంటున్న రాజకీయ పక్షాల నాయకులు

పెరిగిన గ్యాస్ కనెక్షన్లు పెంచిన ధరలు తగ్గించాలని ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు



2 లో..

# ధరల పెంపుపై .. పెదవి విరుపు

మహబూబాబాద్ ప్రతినిధి ప్రభాతవార్త

ధరలు పెరగకుండా నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజానీకం మొదలుకొని వివిధ రాజకీయ పక్షాల నాయకులు విమర్శలు చేస్తున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా ధరలు పెరుగుతున్నాయి తప్ప తగ్గించిన దాఖలాలు లేవని సామాన్య ప్రజలు, పలు రాజకీయ పక్షాల నాయకులు పెదవి విరుస్తున్నారు. ఒకవైపు కూరగాయల ధరలు మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా గత పది సంవత్సరాలుగా పెరుగుతూ వస్తున్నాయని ఆరోపిస్తున్నారు.




# మానుకోట మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీ

## ధరల పెంపు పై పెదవి విరుపు

### మొదటి పేజీ తరువాయి..

సామాన్య ప్రజానీకం జీవనం పెరిగిన ధరలతో భారంగా మారింది. పాలకులు సామాన్య ప్రజానీకాన్ని పస్తులు ఉండే పరిస్థితులను కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వారి పరిస్థితి దమనీయంగా తయారైంది. పెరిగిన ధరలు వారి జీవన విధానానికి ఇబ్బందిగా మారింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అవస్థలు పడుతున్న ప్రజలకు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు కేంద్ర ప్రభుత్వము గ్యాస్ ధరలు పెంచడంతో ఏమీ పాలు పోను పరిస్థితిలో ప్రజలు ఉండిపోయారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు చేపడుతున్నారు. ప్రధానంగా వామపక్షాలు వాటి అనుబంధ సంఘాల నాయకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో నాయకులు విమర్శలు చేస్తూ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని వారు లేరు. 90 శాతం వరకు ప్రజలు గ్యాస్ కనెక్షన్స్ కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరలు భారంగా పరిణమించాయని వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పెంచిన గ్యాస్ ధరలను పరిశీలిస్తే గృహ వినియోగానికి సంబంధించి 14.2 కిలోల సిలిండర్ కు 60 రూపాయలు పెంచింది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 114 రూపాయలను పెంచింది. ప్రస్తుతము సిలిండర్ ధర రూ. 925 ఉండగా 60 రూపాయలు పెంచడంతో 985 పెరిగింది. వాణించే సిలిండర్ ధర రూ. 2026 ఉండగా రూ. 2,140 కి పెంచారు. సామాన్య ప్రజలతో పాటు చిరు వ్యాపారస్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతంత మాత్రం ఆదాయాలతో సతమతమవుతున్న వారికి పెంచిన ధరలు గుది బండగా మారాయి. పెరిగిన ధరలతో ప్రజలపై రెండు కోట్ల రూపాయలకు పైగా భారం పడనుంది. సామాన్య ప్రజలు సంవత్సరము లో ఆరు నుంచి ఏడు సిలిండర్లు వినియోగిస్తున్నారు. అధిక గ్యాస్ వినియోగం ఉంటే మరో ఒకటి రెండు సిలిండర్లు అదనంగా వాడాల్సి వస్తుంది. దీంతో భారమైందని విద్యుత్ వినియోగదారు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిలిండర్ కు రూ. 500 చొప్పున రాయితీ ఇస్తామని ఇస్తామని అమలు చేయకపోవడంతో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకం నీరుగారిందని వినియోగ దారులు అంటున్నారు. ప్రస్తుత బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ గ్యాస్ వినియోగిస్తున్నారు. కట్టెల పొయ్యిలు, స్టవ్ లను ఉపయోగించే పరిస్థితులు లేవు. అంతా రెడీమేడ్ జీవితానికి అలవాటు పడిన క్రమంలో గ్యాస్ కనెక్షన్ ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కనెక్షన్ల సంఖ్య పెరగడంతో పాటు గ్యాస్ వినియోగం కూడా పెరిగింది. వినియోగం పెరగడంతో ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుత ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల నడుమ నడుస్తున్న యుద్ధం నేపథ్యంలో కూడా గ్యాస్ ధరల పెంపుపై ప్రభావము చూపుతుందనేది ప్రతి చోట చర్చనీ అంశమైంది. ఈ క్రమంలోనే ధరలు పెరిగాయని స్పష్టమవుతుంది. పలు రాజకీయ పక్షాల నాయకులు మాత్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆందోళనలకు సిద్ధమవుతున్నారు.




## క్రమశిక్షణతోనే విజయం

### మొదటి పేజీ తరువాయి..

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులో ముందుకు సాగాలని సూచించారు. ప్రతిరోజూ లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకు వెళితే భవిష్యత్తు విజయవంతంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జిల్లాలో మరిన్ని వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ములుగు మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, వంశీ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి ఆస్నాల శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల....**

**దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం..**

**వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు..**

**311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు..**

**101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు..**

**యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన పనులు..**

**దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం....**

**వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు**





ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు.

# మహిళలు చైతన్యం కావాలి

**నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త**

మహిళలు చైతన్యవంతమై అభివృద్ధిని సాధించాలని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మిరామానంద్ అన్నారు. బుధవారం

మహిళా అంతర్జాతీయ దినోత్సవం వేడుకలలో నూతన మహిళ చైర్మన్ కౌన్సిలర్లకు కస్తూరి భాయి మహిళ మండలి కార్యాలయంలో అధ్యక్షులు గుర్రపు అరుణ, కోశాధికారి గూడిపూడి అరుణ, కార్యవర్గం వేములపెల్లి ఉమాదేవి ల ఆధ్వర్యంలో ఘనంగా సనామనించారు. ఈ సందర్భంగా మహిళా మండలి సృష్టికర్త డాక్టర్ చాపర్తి ఉషారాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లరినపంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1968 సంవత్సరంలో పెండం



కటయ్య ఆలోచనలో మహిళా చైతన్యం రేపటి తరాలు అభివృద్ధి కావాలని, కస్తూరిబాయి మహిళా కార్యాలయం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు మహిళా చైతన్యంలో కస్తూరిబాయి మహిళా మండలి ముందంజలో ఉందన్నారు. వార్డులలో ఇంటింటా గడప గడపకు ప్రజలకు కావలసిన సౌకర్య అభివృద్ధి పనులను తగు అధికారులచే గుర్తిస్తూ అభివృద్ధి మార్గంలో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షులు గుర్రపు అరుణ, ఉపాధ్యక్షురాలు గుడిపూడి అరుణ, డాక్టర్ నందకిషోర్, నర్సంపేట పురపాలక సంఘం మహిళా చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్, కౌన్సిలర్లు కొత్తకొండ మేఘన ఖాన్, పెల్లి వీణ చీకటి స్వరూప, ఇస్లావత్ రమా శ్రీరామోజు రోజా రాణి, జూలూరి రోజా రాణి, మండల శ్రీదేవి, శ్రీను గన్నోజు జయప్రద, కొయ్యడి సరళ, పాలడుగుల అన్నపూర్ణ, వేముల పెల్లి ఉమాదేవి, జాటోతు ఉషాదేవి, నల్ల తేజమ్మ, వడ్లూరి కవిత, రాణి, చింతల కళావతి, ఉగ్గిడి శ్యామల, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# గురజాల జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త**

మండలంలోని జడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవం, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయ వేడుకలు సమావేశం స్ఫూర్తిదాయకంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బండారి చందర్ రావు మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో 1992 టెన్త్ క్లాస్ విద్యార్థిగా స్వయం పరిపాలన దినోత్సవంలో హెడ్మాస్టర్‌గా పనిచేశాను ఆ తర్వాత జరిగిన పబ్లిక్ పరీక్షలలో మండల స్థాయి ప్రథమునిగా నిలిచాను. ఆ జ్ఞాపకాలు నేనెప్పుడూ మర్చిపోలేను కష్టించి చదువుకుంటే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చని జడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 14 నుండి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలలో చక్కగా



రాసి 100శాతం ఫలితాలను సాధించాలని అదేవిధంగా రాష్ట్రస్థాయిలో నిలిచే విధంగా అత్యుత్తమ మార్కులను పొంది పాఠశాలకి గ్రామానికి ముఖ్యంగా తల్లిదండ్రులకి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గా ఏ శ్రీజ, డిప్యూటీ డిఈఓగా డి అక్షయ, ఎంఈఓగా శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులుగా తిప్ప మణికంఠ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఎంఏ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, ఎం నాగరాణి, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఏం రాజేష్, సిహెచ్ సంతోష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.1.50లక్షల జరిమానా - ఒకరికి రెండురోజుల జైలుశిక్ష

**జనగామ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త :**

జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుపడిన వారిని కోర్టులో హాజరుపర్చగా వారిలో ఒకరికి రెండురోజుల జైలు శిక్ష, మిగతా వారికి జరిమానా విధించినట్లు జనగామ పోలీసులు తెలిపారు. బుధవారం అసిస్టెంట్ జిల్లా జడ్జి సందీప డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన 16మందిలో ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష విధించగా మిగతా 15మందికి రూ.10వేల చొప్పున రూ.1.50లక్షల జరిమానా విధించారు.

## స్వయం పరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త :**

ఎంపిపిఎస్ పడమటికేశవపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంఈఓగా కొన్నెదాగర్ల సాత్విక్, ఎంఈఓ క్లర్కుగా అవంతిక, ప్రధానోపాధ్యాయులుగా కొమ్ము శ్రావణి, ఉపాధ్యాయులుగా ఉపేంద్ర, పూజిత, నందిని, అక్షయ్ కుమార్, అక్షిత్, భానుకుమార్ అక్షిత, రక్షిత, అక్షయ, సాయితేజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూకల ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు పి.కరుణాకర్, బల్ల మహేష్‌కుమార్, రాపాక మోనిక, గుండు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఎండుగంజాయి స్వాధీనం. ఒకరు అరెస్ట్.ఒడిశా వ్యక్తి కూడా అదుపులో.

**.ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**

,ములుగు పట్టణ శివారులో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో ఎండుగంజాయి పట్టుబడింది. ఒకరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం జంగాపల్లి శివారు ప్రాంతంలో ఎస్సై ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలం వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులు అతన్ని తనిఖీ చేయడానికి వెళ్లగా పారిపోవడానికి ప్రయత్నించడంతో సిబ్బంది సహాయంతో పట్టుకున్నారు. తనిఖీ చేయగా అతని వద్ద నుండి సుమారు 50 గ్రాముల ఎండుగంజాయి లభ్యమైంది. విచారణలో అతను తోట శ్రావణ్ గా గుర్తించారు. ఈ గంజాయిని ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఆశిష్ అధికారి విక్రయించినట్లు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సమాచారం మేరకు ఒడిశాకు చెందిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఎస్సై ఉపేందర్‌రావు హెచ్చరించారు.

## గో..స్లో బోర్డ్స్ ఏర్పాటు

**చిల్పూర్, మార్చి 11 ప్రభాతవార్త :**




ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ బుధవారం ముందస్తు జాగ్రత్త రేడియం బోర్డ్స్‌ను చిన్నపెండ్యాల, యూ టర్న్, రెడ్డి ధాబా వద్ద, నష్కాల్ స్టేజీవద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతీఒక్కరు తమా గమ్యన్ని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని నెమ్మదిగా వెళ్ళాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ చేస్తున్నపుడు రోడ్డు భద్రత నియామలు తప్పనిసరిగా పాటిచాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రతను ప్రతీఒక్కరూ బాధ్యతగా ప్రతి ఒక్కరు వారి గమ్యాన్ని సూరక్షితంగా చేరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, పెట్రో కానిస్టేబుల్ వీరన్న, నరోత్తమ్, ఇతరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులకు ఎన్‌హెచ్ఆర్‌సి బాధ్యులు బుధవారం పరీక్ష సామాగ్రిని అందించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపించిన నేపథ్యంలో వారికి చేయూత అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంద నరేష్ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పెన్నులు పంపిణీ చేశారు. అలాగే వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి మంచి మార్కులు సంపాదించి, స్కూల్‌కి మంచిపేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నూనే తిలక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు



**చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త**

మహారాష్ట్రలోని పూణేలో ఈనెల 17 నుండి 23 వరకు జరుగు సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఖోఖో ఛాంపియన్ షిప్‌లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) వీరగోని స్వప్న పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న వీరగోని స్వప్నను చెన్నారావుపేట మండల విద్యాశాఖాధికారి ఎం.పాపమ్మ, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. వేలాది మంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయ సాయికి తీర్చిదిద్దారని ప్రశంసించారు. మారుమూల ప్రాంతం నుండి జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించాలని కోరారు.

## రైతు వేదికలో ఆరోగ్య శిబిరం

**దుగ్గొండి, మార్చి 11, ప్రభాతవార్త**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య



ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 13న (శుక్రవారం) రైతు వేదిక నందు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కిరణ్ రాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పిల్లల వైద్యులు, స్త్రీల వైద్యులు, ఆర్థోపెడిక్ వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, చికిత్స చేయటానికి రైతు వేదికకు వస్తున్నందున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.




# గంగారం పంచాయతీలో మంచినీళ్ల ట్యాంకుల శుభ్రత

**-ప్రజాపాలన-ప్రగతి**

**ప్రాణాళికలో పారిశుధ్య పనులు**

**కాటారం, మార్చి 11, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, గంగారం గ్రామ పంచాయతీలో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మంచినీళ్ల ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామాల్లోని ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది ట్యాంకులలో పేరుకుపోయిన పూడికను, పాచిని తొలగించారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటిని శుద్ధి చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కేవలం పారిశుధ్యమే కాకుండా, డ్రైనేజీల పూడికతీత, వీధి దీపాల మరమ్మతులు మరియు పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామస్తులు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారులు కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకుని గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసుల వినూతన్న ఆలోచన

**-సైబర్ నేరాలపై ఇంటింటా ప్రచారం**

**మహముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు అడవి ముత్తారం (మహముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచారం చేపట్టారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో పోలీసులు తమ సిబ్బందితో కలిసి చేరుకుని, ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. గోడప్రతులు, ప్యాంప్లెట్లు పంపిణీ చేస్తూ సైబర్ నేరాలు జరిగే విధానాలు, వాటి నుండి తప్పించుకోవడం ఎలా ఉండాలి అనే అంశాలపై వివరించారు. ఈ ప్రచారం ద్వారా ప్రతి వ్యక్తి సైబర్ నేరాల వల్ల ఎటువంటి ఇబ్బందులకు గురికాకుడదనే లక్ష్యంతో ముందుకు సాగారు. ఇట్టి ప్రచారంలో ఎస్సై-2 మహేష్‌తో సహ సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు భూమి సర్వేలకు లంబాడి నాయకుడు తీవ్ర వ్యతిరేకత

**మహముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేసిన పోడు భూముల్లో గుట్టు చప్పుడు కాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి ఎందుకు సర్వే చేయిస్తున్నాడో బహిర్గితం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. గత 35 సంవత్సరాలుగా గిరిజన సంఘాలు ఉద్యమం చేసి సాధించుకున్న పోడు పట్టా భూముల్లో జిల్లాలో అటవీ శాఖ తొమ్మిది రేంజ్‌ల పరిధిలో అధికారులు విస్తృత సర్వేలు చేస్తుంటే భూపట్టదారులు భయాందోళనకు గురవుతున్నారని పూల్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ, రెవెన్యూ శాఖ, గిరిజన శాఖ అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే చేసి 3,144 గిరిజన తండాలు, గుడాల్లో 4,05,201 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, అటవీ శాఖ జిల్లా అధికారి సంతకాలతో పోడు భూమి పట్టాలు పంపిణీ చేసిందని తెలిపారు. ఇట్టి భూములపై గిరిజనుల హక్కులను ధిక్కరించి అటవీ శాఖ అధికారులు సర్వేలు చేస్తున్న ఉద్దేశం ఏమిటో తెలపాలని డిమాండ్ చేశారు.

## సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు

**మహదేవపూర్, మార్చి 11, ప్రభాతవార్త**

సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో కులం, మతం, వర్గాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మహదేవపూర్ పోలీసులు హెచ్చరించారు. బుధవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో అశాంతికి దారి తీసేలా బాధ్యతారాహిత్యంగా తప్పుడు ప్రచారం చేయడం, అసత్య సందేశాలను పంచుకోవడం నేరమని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం పోస్టులు పెట్టడమే కాకుండా, వివాదాస్పద సందేశాలను ఫార్వర్డ్ చేయడం లేదా షేర్ చేయడం కూడా శిక్షార్హమని పేర్కొన్నారు. సోషల్ మీడియాను ఉపయోగించే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, సమాచారం వాస్తవమో కాదో నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వర్గాల మధ్య విద్వేషాలు రగిలిస్తే, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని వారు గుర్తు చేశారు. ప్రజలందరూ చట్టాలను గౌరవించి, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలని మహదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సైలు పవన్ కుమార్ మరియు సాయి శశాంక్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

## చిదినేపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ విరాళం

**-సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ఉదారత**

**-చిన్నారుల ఇబ్బందులను చూసి చలించిన సర్పంచ్**

**-సొంత ఖర్చుతో ఫ్యాన్‌ను అందజేసిన బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

**-సమస్యలుంటే నేరుగా సంప్రదించాలని సూచన**

**కాటారం, మార్చి 11, ప్రభాతవార్త**



గ్రామాల్లోని చిన్నారుల సంక్షేమమే ధ్యేయంగా చిదినేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన ఆయన, తక్షణమే స్పందించి తన సొంత ఖర్చుతో ఒక కొత్త ఫ్యాన్‌ను కొనుగోలు చేసి కేంద్రానికి బహుకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్న పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు వెనుకాడకుండా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. చిన్నారుల పట్ల సర్పంచ్ చూపుతున్న చొరవను గ్రామస్తులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, అంగన్‌వాడీ ఆయా పొట్ట రాజేశ్వరి, నాయకులు అక్కపాక వెంకటేష్, బాల్నే ప్రవీణ్, మంతెన రాజు, నీలాల రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్యాస్ ఫిల్లింగ్, అధిక ధరల విక్రయాలపై పోలీసుల కేసు నమోదు..

**కాటారం, మార్చి 11, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లలో ఫిల్లింగ్ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురును పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన కడవాస రాజకుమార్ గారెపల్లిలో ఉంటూ గ్యాస్ ఫిల్లింగ్ చేసి అక్రమ దందా పాల్పడుతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు..కాటారం పోలీసులు తనిఖీలు చేపట్టగా, గ్యాస్ ఫిల్లింగ్ యంత్రం, మూడు గ్యాస్ సిలిండర్లు ఆక్సిజన్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గారెపల్లిలో సుధాకర్, రమేష్ అనే యువకులు రాజకుమార్ వద్ద గ్యాస్ సిలిండర్లను కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు తేలింది. వారి వద్ద నుంచి నలుగురు సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. పై ముగ్గురిపై కాటారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై మాత్రమే కాకుండా, అక్రమ గ్యాస్ వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అలాంటి కొలనుల నుంచి జాగ్రత్తగా ఉండాలని, అనుమతి లేని ఫిల్లింగ్ సెంటర్లకు దూరంగా ఉండాలని సూచించారు.

## 28న జాతీయ లోక్ అదాలత్

**-కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**-రాజీ మార్గమే రాజ మార్గం..రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే**

**మహముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త**



రాజీ మార్గమే రాజ మార్గమని, పగ ప్రతికారాలతో ఏమీ సాధించలేమని, రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లేనని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహాముత్తారం మండల పారా లీగల్ వాలంటీర్లు లింగమళ్ళ రమాదేవి, పి.అంజయ్య, పి.కిరణ్ స్పష్టం చేశారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం ఈనెల 28న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనుందన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకుని, పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని వాలంటీర్లు పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం లభిస్తుందని వారు తెలిపారు. రాజీ పడదగిన కేసుల వివరాలు..క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, ఇతర రాజీ పడదగిన కేసులు, చిన్న చిన్న కేసులతో కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని వారు హెచ్చరించారు. సంప్రదించాల్సిన చోట్లు..రాజీ పడాలనుకునే కక్షిదారులు వివరాల కోసం సమీప పోలీస్ స్టేషన్ లేదా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని వాలంటీర్లు కోరారు. గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై పశుసంవర్ధక శాఖ ప్రత్యేక దృష్టి

**కాటారం, మార్చి 11, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువైద్య బృందం ఇంటింటికీ తిరిగి పశువులకు టీకాలను వేసింది. ఈ సందర్భంగా డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ.. వర్షాకాలం, చలికాలం వంటి సీజన్లలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉందని, ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల పశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. గాలికుంటు వ్యాధి వల్ల పశువులు తీవ్ర అస్వస్థతకు గురై పాల దిగుబడి తగ్గిపోతుందని, దీనివల్ల రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని వివరించారు. ప్రతి పశుపోషకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆయన కోరారు. గ్రామంలోని మొత్తం 85 గేదెలకు, 24 గోజాతి పశువులకు కలిపి మొత్తం 109 పశువులకు ఈ నివారణ టీకాలను విజయవంతంగా వేసినట్లు తెలిపారు. తమ పశువుల చెంతకే వచ్చి ఉచితంగా టీకాలు వేయడం పట్ల గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌తో పాటు డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం పాల్గొన్నారు.

# విదేశీ దిగుమతులతో రైతుకి దెబ్బ

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై
## అఖిలపక్ష సమావేశంలో విమర్శలు.
## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను
## సన్మానించిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క, సి.పి.ఐ.ఎం.ఎల్. న్యూ డెమోక్రసీ నాయకుడు గుమ్మడి నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను అధికంగా దిగుమతి చేసుకుంటూ దేశీయ రైతులను అణగదొక్కే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులను సుంకం లేకుండా దిగుమతి చేయడం ద్వారా కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తూ రైతుల ప్రయోజ నాలను దెబ్బ తీస్తోందని ఆరోపించారు. దేశీయ ఉత్పత్తులను 18 శాతం సుంకంతో ఎగుమతి చేస్తూ, అమెరికా ఉత్పత్తులను జీరో సుంకంతో దిగుమతి చేయడం రైతులకు అన్యాయమని పేర్కొన్నారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి అధికంగా వస్తే నష్టపోయేది రైతులేనని, రైతులను అభివృద్ధి చేయకుండా కార్పొరేట్ వ్యవస్థను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇటువంటి కుట్రలను రైతులు, ప్రజలు కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగం పెంచాలిని సూచన.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. అలాగే మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన త్రాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు, నర్సరీల పెంపకం అంశాలపై రెండు విడతలుగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఉదయం డీఆర్డీవో సంపత్‌రావు, డీపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, హౌసింగ్ పీడీలతో కలిసి వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం మండలాల అధికారులతో సమీక్షించారు. మధ్యాహ్నం తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలాల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెడిపోయిన చేతి పంపులు, పైప్‌లైన్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సక్రమంగా అందుతున్నదా లేదా అన్నది అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, స్లాబ్ స్థాయి పూర్తయిన ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేసేలా లబ్ధిదారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాబోయే వర్షాకాలానికి ముందే మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయాలని, వాటికి క్రమం తప్పకుండా నీరు పోస్తూ ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నర్సరీలో గ్రీనరీ పెంపొందించేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 12న ఇంచేర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించాలని గ్రామ కార్యదర్శులు సమాచారాన్ని అందించి వారి హాజరు నిర్ధారించాలని సూచించారు. కార్యక్రమంలో శాఖల వారీగా పీపీటీ ప్రజెంటేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలలో కంటివైద్య సేవలు.

### తాడ్వాయిలో 26వ విడత ఉచిత మెగా కంటి వైద్య శిబిరం.
### పేదలకు పరీక్షలు.. మెరుగైన వైద్యం అవసరమైన వారిని హైదరాబాద్‌కు తరలింపు
### జంపన్న సేవలకు ప్రజల అభినందన.

**ములుగు ప్రభాత వార్త.** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో తాడ్వాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం 26వ విడత ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తాడ్వాయి మండలంతో పాటు పరిసర మారుమూల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నిపుణులైన వైద్యులు కంటి చూపు తగ్గడం, అలర్జీలు, ముత్యబిందు వంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ శిబిరం ద్వారా పేద, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగం కలిగిందని స్థానికులు తెలిపారు. గ్రామాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని భూక్య జంపన్న స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ఆయన సేవా భావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఖరీదైన చికిత్సలు చేయించుకోలేని పరిస్థితుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందించడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తాడ్వాయి గ్రామ సర్పంచ్ గంట ప్రవళిక - గున్ను దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం నవీన్, మాజీ ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్ర రెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్, యువ నాయకులు మనుకొండ నవీన్, చీమల శ్రవణ్ కుమార్, కొత్తూరి రోహిత్, గట్టు వంశీ, ఠాకూర్ సురేందర్, కళ్లెబోయిన రాకేష్, గంట మనోజ్ రెడ్డి, కిట్టు గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై శిక్షణ

### నేడే సర్పంచులు, కౌన్సిలర్లకు ఓరియంటేషన్.

**ములుగు, జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ఈనెల 12వ తేదీ గురువారం ములుగు మండలం ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో ములుగు జిల్లాకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా స్థాయిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమం పై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం చేపట్టే కార్యక్రమాలపై జిల్లా అధికారులు, నిపుణులైన మాస్టర్ల ద్వారా పూర్తి స్థాయి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ..

### ప్రజల సమక్షంలో వివరాలు వెల్లడి



శాయంపేట, మార్చి 11 (ప్రభాతవార్త): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్) 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను గురువారం శాయంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరంలో మండల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ బృందం సమీక్ష చేపట్టింది. గ్రామాల్లో చేపట్టిన పనుల అమలు, ఖర్చు చేసిన నిధులు, కార్మికులకు చెల్లించిన వేతనాలు, పనుల నాణ్యత వంటి అంశాలపై రికార్డులను పరిశీలించి ప్రజల సమక్షంలో అధికారులు వివరాలు వెల్లడించారు. గ్రామస్తుల నుంచి వచ్చిన అభిప్రాయాలు, ఫిర్యాదులను స్వీకరించి వాటిని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకతను నిర్ధారించేందుకు సామాజిక తనిఖీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలు పనులపై ఎలాంటి సందేహాలు లేదా సమస్యలు ఉన్నా నిర్భయంగా తెలియజేయాలని, వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి నర్సింహారెడ్డి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి పుష్పల, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీటీసీ శ్రీధర్, అంబుడ్స్‌మన్ నాగరాజు, ఎస్‌ఆర్‌పీ మహేశ్వర, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏపీవో అనిత, పీఆర్‌ఏ శ్రీలత, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన సమావేశ షెడ్డు కూల్చివేత

## కబ్జాదారులకు అధికారులు సహకరించడం అన్యాయం

## తుడుందెబ్బ మండల అధ్యక్షులు తాటి నీలాద్రి



**ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 11:** మండల కేంద్రంలోని ఆకులవారిఘనపూర్ గ్రామ సమీపంలో గిరిజన సంఘాల సమావేశాల కోసం కేటాయించుకున్న స్థలంలో, గిరిజనులు తమ సొంత నిధులతో నిర్మించుకున్న షెడ్డును అక్రమంగా తొలగించడాన్ని తుడుందెబ్బ మండల అధ్యక్షులు తాటి నీలాద్రి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాటి నీలాద్రి మాట్లాడుతూ.. "గత 40 ఏళ్లుగా (1980 నుండి) అప్పటి ఎం.ఆర్.ఓ సమక్షంలో గిరిజన అభ్యున్నతి కోసం ఈ స్థలాన్ని మేము వినియోగించుకుంటున్నామని ,మా గిరిజన సోదరులంతా కూడబెట్టుకున్న రూ. 60,000ఖర్చు చేసి, రక్షణ కోసం ఫెన్సింగ్, రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నామ ని, పిట్టల శివ అనే వ్యక్తి ఐటిడిఏ అధికారుల పేర్లు చెబుతూ, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ షెడ్డును కూల్చివేయడం గిరిజన హక్కులను కాలరాయడమే అని ఆరోపించారు ఇది ఐటిడిఏ పరిధిలోని స్థలమని, రోడ్ దగ్గర విలువైన స్థలం కావడంతో కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు ,గిరిజన సమావేశాల కోసం ఉన్న షెడ్డును కూల్చడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంద న్నారు .వెంటనే ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ జోక్యం చేసుకుని, మాకు జరిగిన 60 వేల రూపాయల నష్టానికి న్యాయం చేయాలి మరియు ఈ స్థలాన్ని గిరిజన సమావేశాల కోసమే కేటాయించాల న్నారు లేనిపక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాముఅని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ముఖ్య నాయకులు:వట్టం జనార్దన్ (రాష్ట్ర కార్యదర్శి)కొమరం లక్ష్మి కాంత (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)చర్ప లలిత (రాష్ట్ర ఉపాధ్యక్షులు)ఎట్టి రాజబాబు (జిల్లా ఉపాధ్యక్షులు)వట్టం సురేష్ (జిల్లా సహకార్యదర్శి)కోరం సుధాకర్ (మండల ఉపాధ్యక్షులు)పిట్టల నాగేష్,చాట్ల విజయ, తాటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## వి.వో. ఏ. కు ఘన సన్మానం

గోవిందరావుపేట ప్రభాతవార్త.




మండలం లోని పసర గ్రామంలో బుధవారం శ్రావ్యాంజలి గ్రామ సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం లో భాగంగా విఏవో పన్నాల యమున ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు మెరుగు ఉమ మాట్లాడుతూ, యమునా సేవలు అద్భుతమని, వివో ఏ పి ఆధ్వర్యంలో సంఘాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళా దినోత్సవం లో భాగంగా ఈరోజు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ ఘన సన్మానాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బొజ్జలక్ష్మి, కోశాధికారి పోరిక శాంత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పివిఆర్ హోటల్‌గా మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గోవిందరావుపేట ప్రభాతవార్త.




మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా పీవీఆర్ హోటల్ గా మారింది. 163వ జాతీయ రహదారి వెంట గోవిందరావుపేట నుండి పసర ద్వారా తాడువాయి వెళ్లే మార్గంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పివిఆర్ హోటల్ బోర్డును పెట్టారు. ఆరోగ్య కేంద్రం వెంట బోర్డు నాటుతున్న అక్కడున్న వారు ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేయలేదో అర్థం కావడం లేదు. మరికొందరు హోటల్ అనుకొని ఆరోగ్య కేంద్రంలోకి వెళ్లి హోటల్ లేకపోవడంతో వెనకకు తిరిగి వస్తున్నారు. బోర్డు నాటి రెండు నెలలు గడుస్తున్నా సిబ్బందికి సోయి లేకపోవడంపై ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సిబ్బంది జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోర్డును పెట్టి హోటల్ గా కాకుండా ఆరోగ్య కేంద్రంగా ప్రజల్లో గుర్తింపు పొందాలని కోరుతున్నారు . రోడ్డుకు అవతలి వైపు ఉన్న హోటల్ యజమాని యువతలువైపు ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో పివిఆర్ హోటల్ బోర్డు నాటుతున్నప్పుడు ఎందుకు స్పందించలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా బాధ్యతను గుర్తు ఎరిగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

## విద్యార్థుల ఉత్తమ ఫలితాలను సాధించాలి

### .సర్పంచ్ లాకావత్ జిమ్మీ లాల్




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** లక్ష్మీపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సర్పంచ్ లాకావత్ జిమ్మీ లాల్ అన్నారు. బుధవారం ఆశ్రమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ లు జామెంట్రీ బాక్సులు పరీక్షలకు సిద్ధం కావాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిమ్మిలాల్ మాట్లాడుతూ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని అన్నారు. మనో నిబ్బరంతో ధైర్యంగా ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధమై వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తమంగా రాణించిన విద్యార్థులను కూడా సన్మానిస్తామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు సర్పంచ్ జిమ్మీ లాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ వెంకటేష్ తో పాటు వార్డు సభ్యులు ఉపాధ్యాయులు పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 11



ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ ప్రతిభ కనబరుస్తూ పలువురి మన్ననలను పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల ఉప్పస్వామి, ఉపాధ్యాయులు స్వప్న ,హేమలత, సరిత సౌజన్య మరియు వంశీలు పాల్గొన్నారు.

## 62వ డివిజన్ రెహమత్ నగర్ లోని సి.సి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

కాజీపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)



కాజీపేట పట్టణంలోని 62వ డివిజన్ పరిధిలో 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా, అభివృద్ధిలో ముందుండి ప్రజల నాయకుడిగా సేవలందిస్తున్న నాయకుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, నాయిని.రాజేందర్ రెడ్డి నాయకత్వంలో హనుమకొండ జిల్లా అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరిస్తూ ప్రజాసేవలో అంకితభావంతో ముందుకు,సాగుతున్నారు.కార్పొరేటర్,జక్కుల.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రెహ్మత్ నగర్ 62వ డివిజన్ లో సీ, సీ రోడ్ అభివృద్ధి పనుల సందర్భంగా రోడ్డు మీద రాకపోకలకు కొంతఇబ్బంది,కలగవచ్చు.అందువల్ల రెహ్మత్ నగర్ ప్రాంత ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించి,తాత్కాలిక అసౌకర్యాన్ని సహనంతో స్వీకరించాలని అన్నారు. మన ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని పసర గ్రామంలో రాంపూర్ అభ్యుదయ కాలనీలో గత పది రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి శ్రావ్యంజలి (23)మహిళా పొదుపు సంఘంల ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. బుధవారం 10 రోజుల క్రితం పసర రాంపూర్ అభ్యుదయ కాలనీలో విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధమై పోవడంతో బాధిత కుటుంబాన్ని కుటుంబానికి శ్రావ్య అంజలి మహిళా సంఘాల ద్వారా ఆ గ్రూపులో ఉన్న మహిళ అయినా వ్యక్తి తిక్క శ్రీదేవి, రవిలకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. మహిళా సంఘాలు అందించిన ఆర్థిక సహాయానికి గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయంతో బాధిత కుటుంబానికి భరోసా కల్పించినట్లు అవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




## మెడికల్ షాపులు తనిఖీ చేసిన డిఐ

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:



వెంకటాపురం మండలంలో బుధవారం రోజు అకస్మతిగా తనిఖీ చేసిన డ్రాగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అన్ని షాపులు తనిఖీ చేసి సరిగ్గా రికార్డ్స్ మెయింటైన్ చేయని షాపులకు షోకాజు నోటీసులు జారీ చేసి మత్తు టాబ్లెట్స్ గాని మత్తు సిరఫ్ లు అమ్మినచో తగు చర్యలు తీసు కుంటామని ఎప్పటి కప్పుడు ఎక్స్పైరి చూసుకొని అమ్మకాలు జరపాలని సూచనలు ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా డ్రగ్గిస్ట్ కెమిస్ట్ ప్రధాన కార్యదర్శి బచ్చు పూర్ణ చంద్రరావు, మండల షాపు యజమాను అంకారావు నరహరి రాంబాబు రామ్మూర్తి మరియు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 15న హమాలీ మహాగర్జనను జయప్రదం చేయండి

**మార్చి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ కొద్ది మంది హమాలి కార్మికులతో 2016 లో పురుడు పోసుకొని నేడు అతిపెద్ద యూనియన్ గా ఏర్పడింది అని తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కూర వెంకట్ అన్నారు. 30 జిల్లాలలో మా సంఘం పనిచేస్తుంది, వేలాదిమంది సభ్యులతో బలమైన నిర్మాణం కలిగి ఉన్నది అని అన్నారు. కార్మికులు అనేక సమస్యలతో కొన్నిచోట్ల పిఎఫ్, ఈఎస్ఐ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది పైగా హమాలి కార్మికులు పనిచేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో పోలిస్తే మన రాష్ట్రంలో కార్మికులకు తక్కువ వేతనం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, మండల కేంద్రాల్లో హమాలీల కోసం కాలనీలను ఏర్పాటు చేసి గృహాలు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ వెలుగులో కాంగ్రెస్ పై నమ్మకంతో హమాలి హెల్పర్ బోర్డు కోసం మార్చి 15న హమాలీ మహా గర్జన విజయవంతం చేయాలని, కార్మికులకు ప్రజలకు



మేధావులకు పిలుపునిస్తున్నాం అని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, నాయిని రాజేందర్ రెడ్డి, కోదండరామ రెడ్డి, ప్రొఫెసర్ కాసిం పాల్గొంటారు. కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లోగుంటి సామ్రాజ్యం, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, కూర వెంకట్ ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు, రమేష్ రాజబోయిన యాకయ్య జిల్లా అధ్యక్షుడు ,గోనే సదానందం జిల్లా ప్రధాన కార్యదర్శి , పిట్టా కరుణాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఫాతిమా మాత మహోత్సవాలు

**కాజిపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**

ఫాతిమా మహోత్సవాలు వరంగల్లు పీఠం(12 జిల్లాల విశ్వాసుల తిరునాళ్ళు) పాల్గొని,నవదిన,జపములు,మార్చి 3 నుండి 11, 2026 వరకు,మహోత్సవ పూజా ప్రార్థనలు మార్చి 11,12,13 2026 బుధ,గురు,శుక్ర వారాలలో ఫాతిమా బృహద్దేవాలయం, ఫాతిమానగర్, హనుమకొండ జిల్లా, తెలంగారాష్ట్రం,కాజీపేటలోని చారిత్రాత్మక ఫాతిమా మాతా దేవాలయం, తెలంగాణలోని అతిపెద్ద ప్రసిద్ధ కాథలిక్ చర్చిలలో ఒకటి.1952లో స్థాపించబడిన ఈ చర్చి, ప్రతి సంవత్సరం మే 13న ఘనంగా ఫాతిమా మాత పండుగను నిర్వహిస్తుంది. 9 రోజుల పాటు నొవెనా ప్రార్థనలు, ఊరేగింపులు ప్రత్యేక బలులతో పండుగ వాతావరణం నెలకొంటుంది.బిషప్ బెరెట్టా ద్వారా 1952లో స్థాపించబడిన ఈ చర్చి, దాదాపు 80 ఏళ్ల చరిత్రను కలిగి ఉంది.ములుగు ప్రాంతం నుండి తెచ్చిన ప్రత్యేరాళ్లతో,అత్యద్భుతమైన శైలిలో ఈ చర్చి నిర్మించబడింది.1962 మార్చి 13న దీనిని ప్రతిష్ఠించారు.పండుగ ప్రతి సంవత్సరం మే 13న ఫాతిమా మాత పండుగనుజరుపుకుంటారు, ఇది ప్రపంచవ్యాప్తంగా లూసియా, జసింత, ఫ్రాన్సిస్కోలకు మాత దర్శనం ఇచ్చిన జ్ఞాపకార్థం జరుగుతుంది. వేలాదిమంది భక్తులు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం నుండి, ఈ పండుగ సమయాల్లో ప్రతి ఆదివారం ప్రార్థనల కోసం తరలివస్తారు. హన్మకొండ కాజీపేట ప్రధాన రహదారిపై, ఫాతిమానగర్‌లో ఉంది. పండుగ రోజుల్లో ప్రత్యేక మాస్, ప్రార్థనలు, ఫాతిమా మాత విగ్రహ ఊరేగింపులు ప్రధాన



పూర్వ వీధుల్లో ఆకర్షణగా నిలుస్తాయి. విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా కనిపిస్తున్న ఈ చర్చ్ వరంగల్ నగరంలోని కాజీపేట ఫాతిమా ఫాతిమా మాత మందిరం. తెలంగాణ లోని వరంగల్ ఖమ్మం జిల్లాలో ఈ మందిరం అత్యంత ఎత్తైనది. చర్చి నిర్మాణం ఈ మందిరంలో ఏసుక్రీస్తు శిలువపై వేలాడుతున్న దృశ్యం అందర్నీ ఆకట్టుకుంటుంది. అత్యంత నైపుణ్యంతో నిర్మించిన ఈ చర్చి అణువణువు ఆకర్షణగా నిలుస్తుంది. ఈ మందిరంలో ఒకేసారి 500 మంది వరకు భక్తులు కూర్చుని ప్రేయర్ చేయడానికి అణువుగా నిర్మాణం జరిగింది. ఫాతిమా మాత ప్రార్థనలతో కోరికలు తీరుతాయని ప్రజల నమ్మకమని చెప్పారు.ఈ దేవాలయంలో నిత్యం ప్రార్థనలు జరుగుతాయి. ఫాతిమా మాత కథోలిక్ దేవాలయంలో ఫ్రెండ్స్ ఫ్యామిలీలు గ్రూపుగా వచ్చి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. కాజీపేట ఫాతిమా మాత దేవాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవడం ఈ చర్చి ప్రత్యేకత.

## చిట్టీల పేరిట కోట్ల మోసం

**కిషోర్ అరెస్ట్**



**శాయంపేట, మార్చి 11,(ప్రభాతవార్త)**

చిట్టీలు, అధిక వడ్డీ పేరుతో ప్రజలను మోసం చేసి రూ.5.04 కోట్లకు పైగా వసూలు చేసిన నిందితుడిని శాయంపేట పోలీసులు అరెస్ట్ చేసినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు.పత్తిపాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల కిషోర్ (40) ప్రభుత్వ అనుమతి లేకుండా "పెరుమాండ్ల చిట్" పేరుతో చిట్టీలు నిర్వహిస్తూ 117 మంది వద్ద నుంచి రూ.1.49 కోట్లు వసూలు చేశాడు. అలాగే అధిక వడ్డీ ఆశ చూపించి మరో 59 మంది వద్ద నుంచి రూ.3.55 కోట్లు తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదుల మేరకు శాయంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.నిందితుడు మోసం చేసిన డబ్బుతో కొనుగోలు చేసిన హనుమకొండ గోపాలపూర్‌లోని ఇల్లు, 12 ప్లాట్లు, వ్యవసాయ భూముల పాస్‌బుక్లు, బంగారు-వెండి ఆభరణాలు, రూ.25.39 లక్షల నగదు, క్రెటా కారు సహా సుమారు రూ.8.12 కోట్ల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వ అనుమతి లేని చిట్స్‌లో చేరకూడదని, అధిక లాభాలు అంటూ చెప్పే పథకాలపై ప్రజలు నమ్మకం పెట్టుకోవద్దని ఏసీపీ సతీష్ బాబు సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ రంజిత్ రావు, ఎస్ఐ పరమేశ్వర్ పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

## జాతీయ రహదారి రింగ్ రోడ్ పై లారీ ఢీ ఒకరు మృతి



**కాజిపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**

టేకులగూడెం గ్రామానికిచెందిన,ఆరుమూళ్ళ.సుధాకర్(జడ్సన్) తండ్రిమా ణిక్యం,టేకులగూడెం(కాలనీ)బుధవారం రోజు ఉదయం10:30 ని"లకు నేషనల్ హైవే రింగ్ రోడ్డు పై పారిశుద్ధి పనిలో రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియా సమీపంలో పని చేయుచుండగా నేషనల్ హైవే రింగ్ రోడ్డు మీద ప్రమాదవశాత్తు లారీ వెనుకవైపు నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో,ఆరుమూళ్ళ.సుధాకర్(జడ్సన్) (45)లారీ డి కొని అకాలంగా మృతిచెంద ాడు.మృతుడి, భార్య,సునీత,ఇద్దరు కుమారులు, ప్రశాంత్,ప్రణ య్,కోడలు.రమ్య,మనుమడు,మనవరాలు ఉన్నారు.ప్రమాద స్థలానికి చేరుకుని బోరువిలపించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.




## ఆత్మీయ తల్లి లూదియా రక్షణ దిన సందర్భంగా అనాధలకు పండ్లు పంపిణీ

**కాజిపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**



39 వ ఆధ్యాత్మిక దినం. దేవుని కృపను పొంది,నూతన జీవితంలోకి మారడానికిదేవుని సేవకురాలుగా మారి దేవుడితో మాట్లాడిన రోజు రక్షణ దినం"బైబిల్ ప్రకారం పాపం శాశ్వత మరణం నుండి యేసుక్రీస్తు ద్వారా విముక్తి పొందేఅనుకూలమైన సమ



యం. 2 కొరింథీయులు 6:2 ప్రకారం,"ఇదే అనుకూల సమయంం,ఇదే రక్షణ దినం"అని పేర్కొనబడింది, మొదటగా నాస్తికురాలు, రక్తస్రావంతో బాధపడుతూ, దేవుడు, మరణానంతర జీవితం, సృష్టికర్త ఉన్నారనే నమ్మకాన్ని విశ్వసించని అన్యురాలు, హార్మోన్ గాస్పల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు, నాగారపు.లూదియా ఈ దినమున దేవుని కృపను పొంది, దేవుని సేవకులుగా మారడం అంటే క్రీస్తును రక్షకునిగా అంగీకరించి, స్వార్థాన్ని వీడి, దేవుని చిత్తానికి లోబడి ఇతరులకు సేచేయడం.కేవలం బాధ్యత కాదు,.దేవుడు ఆత్మీయ తల్లిని రక్షి ంచుకొని వారి ప్రార్థనల ద్వారా మనకు ఇచ్చిఆరోగ్యాలను, సంతోషాన్ని రక్షణ ఆనందాన్ని వారి మధ్య పంచుకున్నారు. ఆత్మీయ తల్లి ఆర్నోగ్య కొరుకు వారీ పరిచర్యనిమిత్తం ప్రార్థిస్తున్నాందేవుని యందు మారుమనస్సు పొంది చాలా కుటుంబాలు స్వస్థత పొందుతూ దీవెనలను పొందుతున్నటువంటి ఆ తల్లి కి మంచి ఆయురారోగ్యాలను ఇంకా ఎక్కువ సేవకు వాడుకోవడానికి వారు ప్రార్థించారు.ఈకార్యక్రమంలో మడికొండ సంఘస్తులు, సంఘ కాపరి, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**మార్చి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హన్మకొండకు చెందిన డాక్టర్ బుద్దె అన్నాదేవి సురేందర్ దంపతుల కుమారుడు ధీరజ్ వివాహం మాచర్ల రాణి ప్రభాకర్ ల కూతురు ప్రతిమ తో జరిగింది. ఈ వివాహనికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్న పేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, దూపటి కిరణ్ కుమార్ గౌడ్, గండు మనోజ్ కుమార్ గౌడ్, మార్క రమేష్ గౌడ్, నారగోని సదా నందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి,గుట్కా నివారణ పై నాటిక ప్రదర్శన

వరంగల్ క్రైం మార్చి11 ప్రభాతవార్త

వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మామునూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళమ్మ కుంట కాలనీ లో పోలీస్ కళా బృందం వారిచే యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా,మత్తు పదార్థాల బారిన పడవద్దని నాటక ప్రదర్శన ద్వారా తెలిపారు.అనంతరం గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారం అందించాలని అన్నారు.చదువు కు దూరం మై మత్తుకు బానిసవడం,రోడ్డు ప్రమాదాలకు కారకులం



కావద్దాన్నారు.బాల్య వివాహాలు జరిగిన,బాల కార్మికులను చూసిన డయల్100 కు పోన్ చేయాలన్నారు.సామాజిక భాద్యతగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని అన్నారు.అలాగే మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో, అలాగే తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, మరియు సైబర్ క్రైమ్స్, బెట్టింగ్ ఆప్స్ పై నాటిక ద్వార ప్రదర్శన చేశారు.1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మామునూర్ ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్స్, కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరం ఏర్పాటు

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలం లోని ఉకల్ గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, పివిసి కొమ్మాల ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సర్పంచ్ కక్కెర్ల సుభాష్, ఉప సర్పంచ్ జన్నుసుధాకర్ ప్రారంభించారు..ఈ సందర్భంగా స్థానిక పశు వైద్య అధికారి డా: శ్రీనివాస్ రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించు కోవాలని, అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే “సెక్స్ సార్టెడ్ సెమెన్“ అందుబాటులో ఉందన్నారు. రైతు సోదరులు వినియోగించుకోవాలన్నారు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చుగడ్డి వేసుకోవాలనిసూచించారు.“ఎన్ఆర్ఇజిఎస్“ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మాణం చేసువాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 62 పశువుల కు టీకా లు ఇవ్వడం జరిగింది, ఈ శిబిరంనకు సిబ్బంది చిరంజీవి, సుమన్ ,జిత్ చందు, జితేందర్, గోపాల మిత్రలు ఇస్మాయిల్, రమేష్ ,రైతు సోదరులు హాజరైనారు .

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఆదాయం 21,22,410

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాలగుట్ట పై శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి జాతర ఈసారి భక్తుల సందడితో ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.జాతర కాలంలో హుండీ కానుకలు, వివిధ సేవలు, ఇతర ఆదాయ వనరుల ద్వారా దేవస్థానానికి మొత్తం 21 లక్షల 22 వేల 410 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవోపి. ప్రసాద్ తెలిపారు. జాతరను సజావుగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు, పోలీసు శాఖ, ఇతర విభాగాలు సమన్వయంతో పని చేశాయి.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ప్రసాద్ మాట్లాడుతూ భక్తుల విశ్వాసానికి అనుగుణంగా, పారదర్శకంగా ఉండీల లెక్కింపు నిర్వహించినట్లు తెలిపారు. దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త, చక్రవర్తుల శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు తరలివచ్చి స్వామివారికి కానుకలు సమర్పించారని తెలిపారు. ఉత్సవ కమిటీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు సమర్పించిన హుండీల ఆదాయాన్ని దేవస్థానం అభివృద్ధి పనులకు వినియోగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల గ్రామ సర్పంచ్ యమున ప్రవీణ్ యాదవ్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ డి. అనిల్ కుమార్, దేవస్థానం ఉత్సవ కమిటీ డైరెక్టర్లు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో 13 హుండీల లెక్కింపు కార్యక్రమం భద్రతా ఏర్పాట్ల మధ్య కొనసాగింది.

## మరియపురంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

గీసుగొండ ప్రభాతవార్త



తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖ్రప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు .ఈ కార్యక్రమం పై వరంగల్ జిల్లాలోని ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు రేపు (గురువారం) గీసుకొండ మండలం మరియపురం గ్రామంలోని యస్ యస్ గార్డెన్ లో ఉదయం 10 గంటలకునిర్వహించనున్నారు శిక్షణ కోసం ఏర్పాటుచేసిన వసతులను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం జిల్లా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సమావేశ ప్రాంగణం, తదితర సౌకర్యాలపై అధికారులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు. ముఖ్య ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.పాల్గొనేవారు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లకు ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలిపారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం కోరింది.

## గీసుగొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

గీసుగొండ ప్రభాతవార్త.గీసుకొండ




మండలంలోని కొనయ మాకుల స్టేజి వద్దలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు , ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు గీసుగొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలోచలివేంద్రాన్ని ఏర్పాటు చేయనైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామూనూర్ ఏసీపీ శ్రీ వెంకటేష్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా పోలీస్ శాఖ చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో గీసుగొండ ఎస్సైలు అనిల్, కుమార్ లు పాల్గొన్నారు. అలాగే స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ , గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## వాగ్దేవిలో ఇంటర్నేషనల్ కాన్ఫ రెన్స్ పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ సిటి మార్చి11 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట సమీపంలో గల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీ రింగ్,టెక్నాలజీ అండ్ అప్లైడ్ మేనేజ్ మెంట్ సైన్సెస్ (ఐసెట్ ఇటిఎఎమ్ఎస్2026)కు సంబంధిం చి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్ర మం విజయవంతంగా నిహ్వించారు.ఈ సదస్సు ఏప్రిల్ 9,10 తేదీలలో నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సదస్సు యొక్క థీమ్ అడ్వాన్సింగ్ ఇంటర్ డిస్పోరి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ ఇన్నోవేషన్ ఫర్ సుస్టైనబుల్ డెవలప్మెంట్ అండ్ విక్షి త్ భార త్ 2047 అనే ఈ అంశం ప్ర పంచ స్థాయి సవాళ్లను ఎదు ర్కొనేందుకు సహకార పరిశో ధన, సాంకేతిక ఆవిష్కరణల ప్రాముఖ్యతను ప్రతిబింబి స్తూ,వికసిత భారత్ 2047 లక్ష ్య సాధనకు తోడ్పడను న్నట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ డా.వాణి,( పిన్సిపల్,కాన్ఫరెన్స్ చైర్ డా.కె.ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్,కన్వీనర్ డా. కె. తిరుపతి రా వు , రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అసోసియేట్ డీన్ డా. కె. రంజి త్ కుమార్, అన్ని విభాగాధిప తులు కో కన్వీనర్లు డా. పి. శై లజ, డా. కె. వేణు ,సయ్యద్ రియాజ్, ఇతర సమన్వయ కర్తలు పాల్గొన్నారు

## సినీ హీరో శివ బాలాజీ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు

### జాతీయస్థాయి అవార్డుల తో అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఆనందం

వరంగల్ సిటి మార్చి11 ప్రభాతవార్త



వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో జాతీయస్థాయి టాపర్లుగా నిలిచి అవార్డులు అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ కింగ్ కోఠిలోని భారతీయ విద్యా భవన్ లో బుధవారం నిర్వహించిన జాతీయ స్థాయి,జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో శివ బాలాజీ, అంజలి రాజ్ దాన్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ శ్రీ పూజ,డా. జీవన్ రెడ్డి,సుహాసిని,కపిల్ దేవ్, విపి పుష్ప,రజని ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ గత నెల (ఫిబ్రవరి 22) హైదరాబాద్ శేర్ లింగంపల్లిలోని అభ్యసన ద స్కూల్ లో జరిగిన జాతీయస్థాయి పోటీ పరీక్షకు 6 విద్యార్థులు హాజరు కాగా గణితం సబ్జెక్ట్ లో నాయిని విజయలక్షి ృ (6వ తరగతి), ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో కొడకండ్ల విరాట్ కుమార్ (3వ తరగతి) లు జాతీయస్థాయిలో టాపర్లుగా నిలిచి అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు.

# జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా




**జనగామ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త :**

జిల్లాలో జనాభా గణన - 2027సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండలస్థాయి అధికారులకు మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్‌కుమార్ ఝా బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్‌యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. మొదటిదశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారులాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతిఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ చినకోట్యానాయక్ మాట్లాడుతూ అన్నిశాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం గణాంక అధికారులు రవినాయక్, హిమవర్ష ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె.శివకుమార్ నాయుడు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులకు అవసరమైన భూసేకరణకు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె.శివకుమార్ నాయుడు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిపై ఇరిగేషన్, రెవెన్యూ, సర్వేల్యాండ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె.శివకుమార్ నాయుడు సమీక్షించారు. ఈసందర్భంగా దేవాదుల ప్రాజెక్ట్, గౌరవెల్లి, తపాస్‌పల్లి, అశ్వారావుపల్లి, ఆర్.ఎస్.ఘన్‌పూర్, రిజర్వాయర్ పూర్తిచేయుటకు తీసుకున్న చర్యలు, అలాగే ఇంకా ఏమైనా భూసేకరణ చేయాల్సి ఉన్నదని కమీషనర్ ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ చేయుటకు త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు, రిజర్వాయర్ ఇతర ప్రాజెక్టులకు రిక్విజేషన్ ఇచ్చిన వాటికి సర్వేలుచేసి పెగ్ మార్కింగ్‌ను వేగంగా పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కమీషనర్ తెలిపారు. ప్రాజెక్టులకు ఇంకా అదనంగా అవసరమైతే రిక్విజేషన్‌ను భూమి సేకరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ భూసేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులు కెనాల్స్, రిజర్వాయర్ పనులలో పురోగతిని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. పనులను త్వరితగతిని పూర్తిచేయుటకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ బి.సీతారామ్, ఇఇలు, డీఈలు, ఏఈలు, రెవెన్యూశాఖ అధికారులు, ల్యాండ్ అండ్ సర్వేశాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు సత్కారం



**జనగామ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త :**

జనగామ కలెక్టరేట్‌లో రెండు రోజులపాటు డిజిటల్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ సంస్థ, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సహకారంతో జనగామ జిల్లాలో రెండురోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు విద్యార్థుల కోసం రోబోటిక్స్, ఏఐ, ఎంఎల్ డిజిటల్ లెర్నింగ్‌పై జిల్లాస్థాయి స్టూడెంట్స్ షేర్‌అవుట్ కార్యక్రమం నిర్వహించగా, రెండోరోజు టెక్నాలజీ సమన్వయంతో బోధనలో విశేష కృషి చేసిన 25మంది ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమానికి అతిథులుగా సత్యమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, అర్బాజ్ మాలిక్, సౌత్ ఇండియా ప్రాజెక్ట్ లీడ్, అమెరికన్ ఇండియా ఫౌండేషన్, గట్టు రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్, అమెరికన్ ఇండియా ఫౌండేషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ ఆధారిత బోధనను సమర్థంగా అమలు చేస్తున్న 25మంది ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అర్బాజ్ మాలిక్, సౌత్ ఇండియా ప్రాజెక్ట్ లీడ్, అమెరికన్ ఇండియా ఫౌండేషన్, ఉపాధ్యాయులు కోడింగ్, రోబోటిక్స్, డిజిటల్ లెర్నింగ్ టూల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకొని బోధనలో వినియోగించేందుకు చూపుతున్న ఆసక్తిని అభినందించారు. కార్యక్రమం చివరలో ఉపాధ్యాయులను సత్కరించి వారి సేవలను ప్రశంసించారు.

## ఉపాధ్యాయుడు వాసుకు ఘనసన్మానం



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 11 ప్రభాతవార్త :**

జిల్లాలోని 25మంది ఉపాధ్యాయులకు అడిషనల్ డైరెక్టర్ ఎడ్యుకేషన్ సత్యనారాయణ రాజు చేతుల మీదుగా బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమెరికా, ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు బి. వాసు ను ఘన సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సురేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ బి.పార్వతి బాయ్, ఉపాధ్యయిని, ఉపాధ్యా యులు తదితరులు ఉపాధ్యాయుడు వాసు కు అభినందనలు తెలియజేశారు.

## జనగామ వార్త



## షేర్ అవుట్ కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు



**జనగామ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త :**

అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షేర్ అవుట్ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ స్టూడెంట్ షేర్ అవుట్ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు పాల్గొని టచ్ అండ్ బజర్ ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టుని 9వ తరగతి అక్షర, సోనియా, వైష్ణవి పాల్గొని ప్రదర్శించారు. గైడ్ టీచరుగా బి.వాసు వ్యవహరించారు.

## వాటర్‌మెన్‌ల సేవలు వెలకట్టలేనివి



**కొడకండ్ల, మార్చి 11 ప్రభాతవార్త :**

కొడకండ్ల గ్రామంలో ప్రజలకు కనీస వసతులైన తాగునీటి సరఫరా విధులను నిర్వర్తిస్తున్న గ్రామ పంచాయతీ వాటర్ మెన్‌ల సేవలు వెలకట్టలేనివి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోభాగంగా బుధవారం ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ మహేందర్‌తో కలిసి గ్రామ వాటర్‌మెన్‌లను సన్మానించారు. వాటర్ ట్యాంక్‌ల వద్ద పరిశుభ్రంచేసే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎండీ షన్ను, వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొడ్వటూరును సందర్శించిన అధికారులు



**బచ్చన్నపేట, మార్చి 11 ప్రభాతవార్త :**

పంచాయత్‌రాజ్‌శాఖ సీనియర్ కన్సల్టెంట్ మంత్రిత్వ శాఖపంత్‌దీప్ సింగ్, ఎస్‌పిఎం(ఈ పంచాయతీ)సిపిఆర్ రాజయ్య, జనగామ జెడ్పి సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్ బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామపంచాయతీని నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్‌లో భాగంగా బుధవారం సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, ఉపసర్పంచ్ దయాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపీఓ శ్రీనాథ్, పంచాయతీ కార్యదర్శి రూప, డాక్టర్ రూప్సీ, ఏఎన్ఎం సునంద, ఆశాలు అనిత, అనుష, అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, ప్రేమలక్ష్మీ, వీఓఏలు వాణి, శోభ, ఎఫ్ఏ అశోక్ పాల్గొన్నారు.




# నర్సంపేట అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## -చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్



నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త

నర్సంపేట అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు 13వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామగోపి, భూక్య మాత్రు నాయక్ తో కలిసి పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ నేడు బుధవారం నాడు ఉదయం 12, 13వ వార్డుల్లో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు. నర్సంపేటను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు, ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామగోపి, భూక్య మాత్రు నాయక్ తో వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు మరియు సిబ్బంది వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలరు పున్నం నరసింహారెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, హర్షవర్ధన్, యాకూబ్, రహీం పాషా, సీనియర్ నాయకుడు మిడిమాలపు దామోదర్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం సంతోష్, గుళ్ళ ప్రదీప్, ఆకుల నాగరాజు, భూస నర్సయ్య, జెల్ల రాజు, పొన్నం కృష్ణమూర్తి, గుగులోతు నాగరాజు, గుగులోతు యాకూబ్, పుల్యా , మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 26వ వార్డులో ముమ్మరంగా డ్రైనేజీ పనులు



నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ పరిధిలోని 26వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వార్డులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వీధిలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ఈ పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. డ్రైనేజీ నిర్మాణ పనుల సమయంలో భూగర్భ పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, దారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల వల్ల పనులకు ఆటంకం ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన కౌన్సిలర్ వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ భాస్కర్, లైన్మెన్ రాజు నాయక్, భాను ప్రకాష్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి పర్యవేక్షణలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను, కొమ్మలను తొలగించి, పనులు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. స్వయంగా పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ తీరుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు నరసింహారావు, మాధవరావు, దోనాల రవి, నాడెం రామకృష్ణ, ఇతర స్థానికులు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన బ్యాండ్ వాయిద్య కళాకారులు



నర్సంపేట, మార్చి11, ప్రభాతవార్త

ఇటీవల పదవీ బాధ్యతలు పొందిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాని తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బ్యాండ్ కళాకారులకు ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు కావాలన్నా మీకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం డి. చాంద్ పాషా, రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దికుంట్ల యాదగిరి , జిల్లా కమిటీ సభ్యులు మడిపెద్ది రాములు మిట్ట గడపల రవీందర్ (పెద్ద), మండలం అధ్యక్షుడు కుక్క మూడి యోశోబు, ఉపాధ్యక్షుడు ఎండి రఫీ చిన్న, కార్యదర్శి కొయ్యల జహార్, నాగవెల్లి రమేష్ జన్ను బాబు, కొయ్యాల కట్టయ్య పాల్గొన్నారు.

# స్మశాన వాటికను తరలించాలని గ్రామస్తుల వినతి



ఖానాపురం, మార్చి 11, ప్రభాతవార్త

మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామ ప్రజలకు పెద్దమ్మ గడ్డ స్మశాన వాటిక వలన రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని స్మశాన వాటికను అక్కడి నుండి తక్షణమే తరలించాలని ఖానాపూర్ మండలంలోని ఎమ్మార్వోకి, ఎంపీడీవోకి, ఎస్ఐకి వినతి పత్రాలు అందించారు. ఈ సమావేశంలో మనుబోతుల గడ్డ మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య, మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె కమాలుద్దీన్, మనుబోతులగడ్డ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు, మాజీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే నాగుల్ మీరా, మనుబోతుల గడ్డ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆబోతు మహేందర్, శివరాత్రి వెంకన్న, వార్డ్ మెంబర్ ఆబోతు రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ మునుకుంట్ల యాకన్న, శివరాత్రి రమేష్, బోదాసు వెంకన్న ,ఎస్.కె మై పాషా, దున్నపోతుల ఎల్ల స్వామి, బానోతు శ్రీను, వల్లెపు సాయిలు, బొంత కుమార్, కుంచం వెంకన్న, భూక్య హరి, ఒర్సు సంపత్, మర్రి మహేందర్, పోతుల రాకేష్, మర్రి మధు, ఎద్దు తరుణ్ అజ్మీర, మహేష్, అజ్మీర గణేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ వ్యాపారస్తులకు అండగా ఉంటాం

## -చైర్ పర్సన్ పెండెంలక్ష్మిరామానంద్



నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ వ్యాపారస్తులకు అండగా ఉంటామని చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రూమ్స్ కిరాయి దారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను, వైస్ చైర్మన్ గంధం నరేందర్ ని, కౌన్సిలర్లను నర్సంపేట మున్సిపల్ రూమ్స్ కిరాయి దారుల అసోసియేషన్ నాయకులు, సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని వ్యాపారస్తులకు తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. అదేవిధంగా వ్యాపారస్తులకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వెంటనే మున్సిపల్ పరిధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ రూమ్స్ కిరాయి దారుల అసోసియేషన్ అధ్యక్షులు బైరి మురళి, ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు సదానందం, అశోక్, చంద్రమోళి, మహేందర, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి



చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని అలంకానిపేట గ్రామ సర్పంచ్ రాంపల్లి నిరోషా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచి మాట్లాడారు. కాగా శిబిరానికి వచ్చినటువంటి ప్రత్యేక వైద్యులు ప్రియాంక, శివాని, అనుపం, స్వాతి, తేజశ్రీ ,శంకర్లు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించడం జరిగిందని వైద్యాధికారులు డాక్టర్ అర్చన డాక్టర్ అఖిల్ లు తెలిపారు. మొత్తం 120 మందిని పరీక్షించి మందులు పంపించడం జరిగిందన్నారు. అలాగే 17 మందికి రక్త పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. ఇందులో అవసరమైన వారికి వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాదాసు వెంకన్న, స్టాఫ్ నర్సులు సునీత, దివ్య, సూపర్వైజర్ రమాదేవి, ప్రవళిక, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారమైన గ్యాస్ ధరల పెంపు

నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త

:గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై మోయలేని భారం పడిందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం అన్యాయం అన్నారు. ధరలను పెంచుతూ పోతున్నారే తప్ప తగ్గించడం లేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా గ్యాస్ ధరలు పెరిగాయని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వము విఫలమైందన్నారు. పెంచిన ధరలను తగ్గించకపోతే సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలి

**ఏప్రిల్‌లో తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలి**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్**




భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

సింగరేణిలో గతంలో ఎన్నడు లేని విధంగా రాజకీయ జోక్యం ఎక్కువైందని, రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. గతం కంటే సింగరేణిలో మితిమీరిన రాజకీయం ఎక్కువైందన్నారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో తిరిగి సాధించుకున్న మెడికల్ బోర్డు నిర్వహణను గత సంవత్సరం ఏసీబీ కేసు నమోదైందని సాకుగా చూపుతూ నిలిపివేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సుమారు పది నెలలుగా అనారోగ్య కారణాలతో డ్యూటీలు చేయలేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను పిలవకపోవడం, పైగా వారిపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకోవడం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. గుర్తింపు సంఘంగా ఈ సమస్యను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 17,18 న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో ధర్నాలు, నిరసనలు నిర్వహించాలని, మార్చి 18న శ్రీరాంపూర్ ఏరియా నుండి ప్రారంభమయ్యే సేవ్ సింగరేణి జాతా ద్వారా అన్ని ఏరియాలలో కార్మికులను చైతన్యపరుస్తూ మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే జాతా ముగింపు సభను జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఎప్రిల్ నెల లోకార్మిక సమస్యల పరిష్కారానికై దశలవారీగా నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కార్మికుల లకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి. సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలని జిఎం కి వినతిపత్రం

భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 26 వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి రాధ సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో 26వ వార్డు కౌన్సిలర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణ కాలనీ క్వార్టర్స్ లో డాబా పైకి వెళ్లేందుకు మెట్లు ఏర్పాటు చేయాలని, ప్రతి క్వార్టర్ కు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి, తాగునీటి కోసం నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా అండర్ డ్రైనేజీ పద్ధతిలో సైడ్ కాలువలు నిర్మాణం చేయాలని, సింగరేణి కార్మికులు నివసించే క్వార్టర్సో వెస్టన్ బాత్రూంలను ఏర్పాటు చేయాలని, ప్రతి క్వార్టర్ కు తడి పొడి చెత్తను సేకరించడానికి ప్రత్యేకంగా డ్రమ్ములను ఏర్పాటు చేయాలని, కృష్ణ కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయాలని, కాలనీలో సిసి రోడ్లు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## కేటీకే ఫైవ్ ఇంక్లైన్ సెక్రెటరీగా రాజేందర్

భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా కేటీకే ఫైవ్ ఇంక్లైన్ నూతన ఫిట్ సెక్రటరీగా వి రాజేందర్ ను ఎన్నుకున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో కేటీకే-5 ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎండి ఆసిఫ్ పాషా, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ అధ్యక్షత వహించగా, బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీకే-5 ఇంక్లైన్ గనిలో యూనియన్ ఆర్గనైజేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలకు తగిన సూచనలు చేశారు. అలాగే దీర్ఘకాలంగా పిట్ సెక్రటరీగా పనిచేస్తూ యూనియన్‌కు విశేష సేవలు అందించిన దోర్నాల తిరుపతి సేవలను కార్యకర్తలకు గుర్తు చేశారు. రిటైర్మెంట్‌కు సమీపంలో ఉన్న నేపథ్యంలో యువతకు అవకాశం ఇవ్వాలని కోరడంతో నూతన పిట్ సెక్రటరీ గా వి. రాజేందర్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా దోర్నాల తిరుపతి ని బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకున్నారని తెలిపారు. ఇద్దరూ కలిసి యూని యన్ ఆర్గనైజేష న్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని రమేష్ కోరారు. ఈ పిట్ కమిటీ సమావే శంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి.సుధాకర్ రెడ్డి, జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్, మాతంగి రామ్ చందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇంచార్జ్ నూకాల చంద్రమోళి, టెక్నీషియన్ ఇంచార్జ్ రవికుమార్, బ్రాంచ్ నాయ కులు పోశం, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, పిట్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన పెట్రోల్ లీడర్ క్యాంప్

భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన పెట్రో లీడర్ క్యాంప్ బుధవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్ హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం ద్వారా క్రమశిక్షణ దేశభక్తి పెంపొందుతాయని తెలిపారు. అలాగే ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా దానిని అధిగమించడం కేవలం స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. గత ఐదు రోజులుగా ఈ క్యాంపులో నేర్చుకున్న విషయాలు భవిష్యత్తులో తప్పక ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం క్యాంపులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ క్యాంపులో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, వివిధ ఏరియాలనుండి విచ్చేసిన స్కౌట్ లీడర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

భూపాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం భూపాలపల్లి మంజూర్ నగర్‌లోని ఇల్లందు క్లబ్, లేడీస్ క్లబ్ భూపాలపల్లి ఏరియా వారి ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం భూపాలపల్లి మంజూర్ నగర్‌లోని ఇల్లందు క్లబ్‌లో లేడీస్ క్లబ్ భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. సింగరేణి మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధిలో వారు కూడా సమానంగా కృషి చేస్తున్నారని అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సంధర్భంగా వివిధ ఆటల, ముగ్గుల పోటీలలో గెలుపొందిన సభ్యులకు ముఖ్య అతిథులచే బహుమతులు ప్రధానం చేశారు. డాక్టర్ పద్మజ, డి.ఎస్.పి సతీమణి విజయ, లేడీస్ క్లబ్ సెక్రెటరీ హైమవతి, లేడీస్ క్లబ్ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎస్సై పి .సతీష్. ..ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త :




ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పి సతీష్ హెచ్చరించారు. మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మహారాష్ట్రకు చెందిన గవాడే అమిత్ భూపాలపల్లి వైపు ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండల శివారులోని చలి వాగు, మానేరు వాగు ల నుండి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా విషయంలో ఎలాంటి పైరవీలకు తావు ఉండబోదని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్ఐ కోరారు.

## ఐదు క్వింటాళ్ల మిర్చి అపహరణ

**రూ లక్ష ఆస్తి నష్టం. లబోదిబోమంటున్న రైతు ఆదిరెడ్డి**

**ఆదుకోవాలని వేడుకోలు**

చిట్యాల మార్చి 11 ప్రభాతవార్త :



ఆరుగాలం కష్టపడి రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు రక్షణ లేకుండా పోయింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆరబోసిన మిర్చిని అపహరించుకుపోయిన సంఘటన మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రానికి చెందిన ర్యాకం ఆదిరెడ్డి గ్రామ శివారులో తనకు ఉన్న 1.10 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశాడు. అత్యధిక పెట్టుబడులు పెట్టి తన పంటచేనును కాపాడుకున్నాడు. కోతకు వచ్చిన మిర్చి పంటను సమీప స్థలంలో ఆర పెట్టాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆరబెట్టిన మిర్చి పంటను అపహరించుకుపోయినట్లు బాధితుడు విలపిస్తూ చెప్పాడు. సుమారు 5 క్వింటాళ్ల మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని, దీంతో తనకు రూ లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు చెప్పాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తన గోడు ఆలకించి తనకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## ఎస్సై సతీష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త:



బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్సై పి సతీష్ ను కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్వాగతం పలుకుతూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై సతీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్, బీసీ సెల్ నాయకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి, నాయకులు బుర్ర మల్లేష్ గౌడ్, నరసింహా రాములు తదితరులు ఉన్నారు.

# రైతులు శాస్త్రవేత్తలు సలహాలు పాటించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత**

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి11, ప్రభాతవార్త:

రైతులు తాము సాగుచేసే వ్యవసాయ పంటల విషయంలో శాస్త్రవేత్తల సలహాలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాదించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి బి.సరిత అన్నారు. బుధవారం స్థానిక రైతువేధికలో ఏర్పాటు చేసిన శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానో యూరియా, నానో డిఏపీ పై పార్ట్ ఎరువులను ఏకరాకు 500ఎం.ఎల్ పిచికారి చేయడం వలన మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. యూరియా యాప్



మహబూబాబాద్‌లో సమర్ధవంతంగా అమలవుతుందని తెలిపారు. కెవికె మల్యాల శాస్త్రవేత్త బి.క్రాంతికుమార్ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు పొందాలంటే నేల స్వభావాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. పశువుల ఎరువు, వర్మీ కాంపోస్ట్, పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగించాలని సూచించారు. వరిలో సూక్ష్మ పోషక లోపాలను సవరించుటకు ఫార్ములా 4వంటి వాటిపై మందులను స్ప్రే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, ఏవో తిరుపతిరెడ్డి, టెక్నికల్ ఏవో రాంజీ, ఏఈవోలు సాయిప్రకాష్, రంజిత్, బాలాజీ, సరిత, పూజిత, పున్నమి, రైతులు పాల్గొన్నారు.

## యుద్దోన్మాదాన్ని విడనాడాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి11, ప్రభాతవార్త:



ప్రపంచంలో ప్రస్తుతం ఇజ్రాయిల్, అమెరికా, ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణంతో అనేక మంది సామాన్య ప్రజలు బలవుతున్నారని తక్షణమే యుద్దాన్ని విడనాడాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కవిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక టిపిటిఎఫ్ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్త్రీలు, పిల్లలను హింసిస్తున్న యుద్ధోన్మాధం నశించాలన్నారు. ఉగ్రవాదం కంటే యుద్ధోన్మాదం ద్వారా ఎక్కువ హింస జరుగుతుందని ఇరాన్‌లో పాఠశాలపై దాడులు చేసి 165మంది పసిపిల్లలను హత్యచేయడం అందుకు నిదర్శనమన్నారు. తీవ్రవాదులు కూడా పిల్లలపై దాడులు చేయరని యుద్దోన్మాదులు తీవ్రవాదులను మించిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సులో సీనియర్ నాయకులు గిరిజ, హరిణి, కె.విజయలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బలాష్టి రమేష్, పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి ఉపేందర్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, అంజయ్య, వెంకటేశ్వర్లు, గిరిజ, పద్మ, బిక్షపతి, రామలింగారెడ్డి, విద్యాసాగర్, బాబురావు, యాకయ్య, బావ్‌సింగ్, శ్రీనివాస్, రవి, ధనుంజయుడు, వెంకటేశ్వర్లు, మురళి, సబిత, హరిణి, లక్ష్మి, సత్యవతి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

బయ్యారం, మార్చి11, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంఈవో దేవేంద్రచారి మాట్లాడుతూ విద్యార్థులు త్వరలో జరుగబోయే పదొవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాదించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగా కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్మరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్న క్షణంలో పలువురి కళ్లు చెమర్చాయి. రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిచివేసింది. తమ సీనియర్ల భవిష్యత్ బంగారుమయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షించి వారిని సాగనంపారు. వీడ్కోలు అంటే విడిపోవడం కాదని, కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, రామేశ్వరరావు, శ్రీనివాస్, రవీందర్, దస్తగిరి, సుధాకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, హత్తిరాం, సునిత, శ్రీరామ్, నజీమా, విజయ, సైదాబీ పాల్గొన్నారు.

## పాఠశాలకు సర్పంచ్ చేయూత

బయ్యారం, మార్చి11, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సుద్దరేవు గ్రామ ప్రాథమిక పాఠశాలలో బ్లాక్‌బోర్డు కలర్ పోయి అక్షరాలు కనపడక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ లింగానాయక్‌కు తెలియజేయడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ పాటశాలను సందర్శించి తన సొంత ఖర్చుతో బోర్డుకు బ్లాక్ కలర్ వేయించారు. పాఠశాల పిల్లలకు ఇబ్బంది కలుగకుండా ఉపాధ్యాయులు వ్రాసిన అక్షరాలు బోర్డుమీద కనపడాలని పిల్లలు మంచి ప్రయోజకులు కావాలని బ్లాక్‌బోర్డుకు కలర్ వేయించిన సర్పంచ్ లింగానాయక్‌కు ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## నాటుసారాయి స్థావరాలపై విస్తృత దాడులు

మహబూబాబాద్ క్రైమ్, మార్చి11, ప్రభాతవార్త:

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మహబూబాబాద్ మండలంలోని అనంతారం, కురవి మండలం పిల్లిగుండ్లతండా, బలపాల, డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి, టేకులతండా, గుర్రాల కుంట తండా, రావిగూడెం, సీరోలు మండలంలోని మన్నెగూడెం గ్రామాల్లో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్, మహబూబాబాద్ ఎక్సైజ్ , ఎస్‌టిఎఫ్ హైద్రాబాద్ టీమ్‌లు బుధవారం సయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 49లీటర్ల సారాయి, 900లీటర్ల చక్కెరపానకం, 10కేజిల నల్లబెల్లం, 20కేజిల పటిక, 2ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు ఎడ్ల ఎల్లాబాయ్, భూక్య నగేష్, గోపదేశి నాగభూషి, షేక్ సోంద్ సాహెబ్, ఈర్ల రమేష్, పూజల భవాని, కాసాని సులోచన, గోగుల ఉమారాణి, నునావత్ అభిరామ్, బానోత్ ప్రియాంక, ధరంసోత్ రాజేందర్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీలు చిరంజీవి, నీరజ, నాగేశ్వర్‌రావు, అశోక్‌కుమార్, చంద్రశేఖర్, ఎస్సైలు కిరిటి, సాయికిరణ్, హెడ్ కానిస్టేబుల్ మధు, యాదగిరి రాజు, బాలు, కానిస్టేబుళ్ల యాదగిరి, వెంకటనర్సయ్య, ముకేష్, సుమన్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## పదొవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

గార్ల, మార్చి11, ప్రభాతవార్త:



పదొవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాదించాలని మండలంలోని పెద్దకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రామ్‌సింగ్ నాయక్ అన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన పదొవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, మండలానికి పేరు తీసుకరావాలన్నారు. అనంతరం తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పరీక్ష పాడ్‌లు, పెన్నులు, జామెంట్రి బాక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యులు భూక్య హరిప్రసాద్, గంగావత్ బాలు, సాయికుమార్, పెద్దలు పర్తియ, చిట్టిబాబు, షఫీ, కోటయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

## జవో 98ని రద్దు చేయాలి

గార్ల, మార్చి11, ప్రభాతవార్త:



గార్ల మండలంలోని కోటియనాయక్ తండాలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గార్ల మండలాన్ని ఎడారిగా మార్చే జీవో 98ని రద్దు చేసి 1076జీవోను అమలు చేయాలని, మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేసి రైతులను ఆదుకునేలా తీర్మాణం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ అన్నారు. మండలంలోని ముత్తితండ స్టేజి నుండి ముత్తితండ గ్రామం వరకు వీది లైట్లు ఏర్పాటు చేయాలని, సైడ్ డ్రైనేజి నిర్మించాలని, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, రాజేష్, విటల్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిభిరం

బయ్యారం, మార్చి11, ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్లో నేడు సాయంత్రం 4గంటలకు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిభిరం మండలంలో ప్రశిక్షణ కార్యక్రమం బీజేపీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారను. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు హాజరవుతున్నందున మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని తుమ్మల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు.

# విద్యార్థులకు పదో తరగతి తొలిమెట్టు లాంటిది

**ఎంఈఓ రామ్మోహన్రావు**

నరసింహుల పేట మార్చి 11 ప్రభాతవార్త



పదవ తరగతి విద్యార్థులకు తొలిమెట్టు లాంటిదని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఫేర్వెల్ పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పరీక్షల్లో పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు ఎలాంటి భయానికి గురికాకుండా పరీక్ష రాయాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళికూతురును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,మార్చి11 ప్రభాతవార్త

నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న కూతురు సోనీ వివాహం శుక్రవారం జరగనుండగా.. ఈ రోజు గురువారం పెళ్లి కూతురును ముస్తాబు కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముందస్తుగా ఇంటికి వచ్చి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ సర్పంచులు కాలసాని దామోదర్ రెడ్డి,బండ బిక్షం రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,వార్డు సభ్యులు నకరికంటి శివప్రసాద్,ఆకుతోట నరేష్,మదార్,మంద వెంకన్న, మంచినీళ్ల శ్రీనివాస్ రెడ్డి,బండి రమేష్,సుంకరి చంద్రం,ఉపేందర్,శంకర్,లింగన్న, శ్రీశైలం, లక్ష్మి,శ్రీను, యాదగిరి,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# 2027 జనగణన నిర్వహణపై అధికారులకు శిక్షణ..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రాబోయే 2027 జనగణన నిర్వహణకు సంబంధించి అధికారులు సమర్థంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, విద్యాశాఖల అధికారులతో గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..2027 జనగణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండోదశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ మరియు అక్యూరసీతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సీపీఓ జవహర్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మాస్టర్ ట్రైనర్లు, హోబాలాల్, సరళ తదితరులు పాల్గొన్నారు.



# వీరోచితీలతో మొఘలులను ఎదిరించిన రెండవ ఛత్రపతి

**-శంభాజీ మహారాజ్ వర్ధంతి స్మరణ వేడుకలు**

కాటారం, మార్చి 11, ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు, మరాఠా సామ్రాజ్య రెండవ ఛత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం మే 11న ఘనంగా జరుపుకుంటారు. అసాధారణ ధైర్యసాహసాలు, పండితుడు మరియు మొఘల్ దండయాత్రలను ఎదిరించిన వీరుడిగా ప్రసిద్ధి చెందిన ఆయన ధర్మ రక్షణ కోసం చేసిన పోరాటాన్ని ప్రజలు స్మరిస్తూ బుధవారం కాటారం మండలంలోని కాటారం గ్రామపంచాయతీ పరిధిలో భక్తాంజనేయ టెంపుల్ వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఫోటో ఫ్రేమ్ (2000 విలువగల) బహుమతిగా ఇచ్చిన సంధ్య ఫోటో స్టూడియో ప్రొప్రైటర్ గుమ్మడి సందీప్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహకారం కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించడానికి సహాయపడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి, వార్డు మెంబర్లు పసుల మొగిలి, తోట్ల శ్రీకాంత్, మానేం రాజబాబు, మంత్రి తిరుమల సునీల్, కొట్టె శంకరయ్య, ఉన్నం అంజయ్య, జక్కుల ఐలయ్య, తొట్ల బాపు, తోట వెంకటస్వామి, చీమల రాజు, గోనె శ్రీనివాస్, చీమల వంశీ, కొట్టె సతీష్, జీబు సత్యం, గోనె మహేష్, గోనె వెంకటస్వామి, పసుల సందీప్, కొట్టె రాజబాబు, మంత్రి సుధాకర్, సింగర వేణి చందు, సింగనవేణి సాయి తేజ్, జాడిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొనాలి

**-కలెక్టర్ రాహుల్శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-సింగరేణి ఫంక్షన్ హాల్లో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో?



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం సింగరేణి ఫంక్షన్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికత, సహనం, పరస్పర సహకారం మరియు సామాజిక ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొనాలని, అందరూ కలిసి శాంతి సౌభ్రాతృత్వాలతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆత్మశుద్ధి, సేవా భావాన్ని పెంపొందించుకునే ఈ పవిత్ర కాలం సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని తెలిపారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్, మైనార్టీ సంక్షేమ అధికారి డా కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మైనారిటీ సంఘాల నాయకులు, ముస్లిం మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# ఆరు గ్యారెంటీ హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**

నరసింహుల పేట మార్చి 11 ప్రభాత వార్త



గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి అంతులేని హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన అనంతరం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల శాఖ బిజెపి అధ్యక్షులు సురబోయిన సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలుపరచకుండా కేవలం మాటలతోనే రేవంత్ రెడ్డి కొనసాగుతుందని హామీలు అమలు పరచడంతో పాటు కనీసం రైతు పంట పెట్టుబడి సాయం కోసం ప్రతి సంవత్సరం అందించే పంట పెట్టుబడి సాయం పంట కాలం పూర్తి అవుతున్నప్పటికీ నేటి వరకు కూడా పెట్టుబడి అందించలేదని దీనితో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని అభివృద్ధి చేసి ఉంటే అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కుంభం అశోక్ రెడ్డి నేలకుర్తి సత్యనారాయణ బీనేపల్లి రమేష్ మెరుగు యాకయ్య కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసు దాడులు

నరసింహుల పేట మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని పెద్దనాగారం స్టేజి సమీపంలో బుధవారం పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో దాడులు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు పారిపోగా నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17700 మూడు బైకులు మరియు మూడు మొబైల్ ఫోన్లో సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# నేటి బాలబాలికలే రేపటి భావిభారత పౌరులు : ఎస్ఐ రమేష్ బాబు

నెల్లికుదురు,మార్చి 11,ప్రభాతవార్త



నేటి బాలబాలికలే రేపటి భావి భారత పౌరులని, విద్యా, విజ్ఞానంతో పాటు ఆటల్లో రాణించాలని స్థానిక ఎస్సై రమేష్ బాబు చిన్నారులకు సూచించారు. బుధవారం మండలంలోని మునిగలవీడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా ఎస్సై రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పునాదులే ప్రాథమిక పాఠశాలలని అన్నారు.చిన్నతనం నుంచే విద్యతో సమాజ పరిస్థితులను మానవ సమాజ హక్కులను తెలుసుకోవటమే విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఎచ్ఎం రవీందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యా యురాలు వెంకటయ్య, సుధాకర్,యుగంధర్, గీత, కళ్యాణి, జ్యోతి, కవిత, ఉష, తెలంగాణ పాఠశాలల స్కావెంజర్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇసంపల్లి సైదులు సంగీత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## తెగిపోయిన చెరువు కట్టను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

**కొత్తగూడ మార్చి 11 ప్రభాత వార్త :**

మండలంలోని జంగవాణి గూడెం (రాంపూర్) గ్రామ పంచాయతీ పరిధిలో గల ఉడుగు చెరువు కట్టను ఇరిగేషన్ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు, వరద ఉధృతికి ఈ చెరువు కట్ట తెగిపోవడంతో సుమారు 500 ఎకరాల ఆయకట్టు సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పరిశీలస్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ శాఖ డి.ఇ రాజు, ఏ.ఈ శ్రావణి క్షేత్రస్థాయిలో పర్యటించి కట్ట దెబ్బతిన్న తీరును పరిశీలించారు. చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని, దీనివల్ల వందలాది ఎకరాల సాగు భూమికి నీరందుతుందని అధికారులు ఈ సందర్భంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో



స్థానిక సర్పంచ్ గొంది సోనీ రాజు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చెరువు కట్ట తెగిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని కోరారు. దీనికి అధికారులు స్పందిస్తూ. నివేదికను ఉన్నతాధికారులకు పంపి, త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం

**ధర్మసాగర్/ వేలేరు మార్చి 11 (ప్రభాతవార్త)**

:వేలేరు గ్రామపంచాయతీలో సర్పంచ్ బిల్లా యాదగిరి అధ్యక్షతన మొదటి విడతలలో ఎమ్మెల్యే సహాకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ నెల చివరి వరకు ఇళ్లను పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఇల్లు నిర్మించుకోలోని పేదవారికి ఏజెన్సీ ద్వారా ఇల్లును నిర్మించడం జరుగుతుందని గౌరవ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో తదుపరి రెండో విడతలో వేలేరు గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలియ చేశారు. ఇండ్ల నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా



రుణాలను కూడా సంబంధిత వివో ల ద్వారా డబ్బులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకర్ హౌసింగ్ ఏఈ జిపి కార్యదర్శి రవికుమార్ మండల సమైక్య అధ్యక్షురాలు రేణుక వార్డు సభ్యులు సంధ్య మోనికప్రవళిక చైతన్య సంధ్య సురేష్ సునీల్ క్లస్టర్ సిసి రమాదేవి వివో అధ్యక్షురాలు రాణి రాజమ్మ, ప్రేమలత గ్రామ పెద్దలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బైరి రవి కృష్ణ దంపతుల షష్టి పూర్తి



**మార్చి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, గౌడ జేఏసీ రాష్ట్ర నాయకులు బైరి సరోజ రవి కృష్ణ దంపతుల షష్టి పూర్తి మహోత్సవం హనుమకొండలోని ఎస్ వి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ హాజరైనారు. షష్టి పూర్తి జరుపు కుంటున్న బైరి సరోజ రవి కృష్ణ దంపతులను పూల బొకే, శాలువా తో రమేష్ గౌడ్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, ములుగు అడిషనల్ ఎస్ పి సదానందం, సీఐ రామకృష్ణ, ప్రో. చిర్ర రాజు గౌడ్, సర్పంచ్ బూర హేమ చంద్ గౌడ్, మోడెం యాదగిరి గౌడ్, జనగాం వెంకట్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, ఎరుకోండి రమేష్ గౌడ్, బొమ్మగాని శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన తౌటిరెడ్డి.

### రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అరూరి

**కాజీపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**



వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన తౌటిరెడ్డి. రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ, సభ్యులను. పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

**ఆత్మకూరు : ప్రభాతవార్త మార్చి 11**

హనుమకొండ జిల్లాలోని స్పోర్ట్స్ స్కూల్ నాలుగో తరగతి ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థుల నుండి ఆన్లైన్, ఆఫ్ లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి విజయకుమార్ తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1తేదీ సెప్టెంబర్ 2017 నుంచి31 ఆగస్టు 2018 మధ్యన జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మార్చి 13 నుండి 17 వరకు మండల స్థాయిలో పోటీల్లో ఎంపిక నిర్వహించబడతాయని అందులో ఎంపికైన వారిని 28 మార్చి నుండి 1ఏప్రిల్ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపిక చేస్తారనితెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయుల నుండి గాని సూచనలు తీసుకొని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు తన సంప్రదించాలని విజయ్ కుమార్ తెలియజేశారు. ఆన్లైన్ లింక్లో ఓపెన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

## దశదిన,కార్యక్రమంలో, పాల్గొన్న,జంగా.సుజాత రెడ్డి



**కాజీపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట్ మండలం 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవరం. మధుకర్ తండ్రి సత్యవరం. వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జంగా. రాఘవ రెడ్డి సతీమణి, జంగా. సుజాత రెడ్డి నిర్వహించిన, సత్యవరం. వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి జంగా. సుజాత, రాఘవరెడ్డి హాజరై, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ధైర్యం ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో స్థానిక 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్, సందెల. విజయ్ కుమార్ కాంటెస్ట్ కార్పొరేటర్, కత్తుల. కవిత, అనిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, కాసర్ల. నాగేష్, అశోక్, గంగుల. రాజి రెడ్డి, వసుక ఎల. శీను, ఇమ్మడి. బాబు, సురేందర్ సమ్మయ్య, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

**గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం**

## చేతికొచ్చిన మక్కజొన్న అగ్గిపాలు

**గంగారం మర్చి 11,ప్రభాతవార్త**

నిప్పు అంటుకొని మొక్క జొన్న కంకి కాళీ బూడిది అయిన సంఘటన గంగారం మండలం పెద్దయే ల్లాపురం గ్రామంలో చోటు చేసుకుంది బాధితుడు, గుండగాని రాజు తెలిపిన వివరాల ప్రకారం ఎకరం చేలుక మక్కా జొన్న కంకులు కోసి చేలుకలో నే కుప్ప పోశారు, బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు చుట్టూ పక్కల ఎక్కడో నిప్పు పెట్టడం తో మంటలతో చెలరేగి కంకి కుప్పకు అంటుకోవడం తో కంకి పూర్తి గా కాలిపోయి భారీ నష్టం జరిగింది దీనితో బాధితుడు అరుగలం కస్టపడి పండించిన మొక్క జొన్న పంట కళ్ళ ముందే కాలిపోయి, సుమారు 80వేల వరకు నష్టం జరిగిందని అన్నారు నష్టపోయిన నన్ను ప్రభుత్వం ఆదుకోవాలని రాజు కోరారు

## శిక్షణాశిబిరాన్ని విజయవంతం చేయాలి

**గూడూరు, మార్చి 11,ప్రభాతవార్త**

గూడూరులో నిర్వహించనున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు గూడూరులో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా, మండల నాయకులు చెల్పూరు వెంకన్న, మేరెడ్డి సురేందర్, నరసింహారెడ్డి, మేర్గు మల్లయ్య, నాగరాజు, మోతిలాల్, వెంకన్న, అనిల్, సర్పంచులు కమల, గుండెల వీరన్న, ఉపసర్పంచ్ సాయి కుమార్ పాల్గొన్నారు.

## అంగడి లీజు గ్రామసభ వాయిదా

**గూడూరు, మార్చి 11, ప్రభాతవార్త**

ఈనెల 12న జరుప తలపెట్టిన గూడూరు అంగడి లీజు పెసా గ్రామసభ కొన్ని అనివార్య కారణముల వల్ల మరుసటి రోజుకు వాయిదా వేయడం జరిగిందని సర్పంచ్ వాంకుడోతు సునీత కొమ్మాలునాయక్ తెలిపారు. 12న నూతన సర్పంచులకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఒకరోజు శిక్షణ తరగతులు ఉన్న కారణంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగడి గ్రామసభను ఈ నెల 13వ తేదీ శుక్రవారం నాటికి వాయిదా వేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఇదిలా ఉండగా ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం అంగడి లీజు కొరకు యధావిధిగా డిపాజిట్లు స్వీకరించినట్లు తెలిసింది. అంగడి లీజు పొందేందుకు గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 40 మంది గిరిజనులు డిపాజిట్లు చేసినట్లు సమాచారం.

## వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

**గూడూరు, మార్చి 11, ప్రభాతవార్త**

పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గూడూరు తహసిల్దార్ నాగభవానికి బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారిపై పెను భారం పడుతుందన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఏరియా కార్యదర్శి నక్క సైదులు, అడ్డూరి బ్రహ్మచారి పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న అరూరి

**కాజీపేట్ మండల్ మార్చి11(ప్రభాతవార్త)**

కాజీపేట బాపూజీ నగర్ కి చెందిన సత్యవరం. వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను. పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీశాసనసభ్యులు అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట మున్సిపల్ కార్యాలయం తనిఖీ

**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అవసరమైన చెత్తను తొలగించాలన్నారు. వివిధ పనుల ధరఖాస్తుల నిమిత్తం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సమస్యలను సావదానంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల కియరెన్స్, అభివృద్ధికి సంబందించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తిచేయాలని, శివారు కాలనీల్లో విద్యుత్, త్రాగునీరు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. శానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహశీల్దార్ రాజేశ్వర్‌రావు, సంబందిత అధికారులు ఉన్నారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్లకు వేతనాలు విడుదల

**3నెలల వేతనాలను ఆయా గ్రామపంచాయితీ ఖాతాల్లోకి విడుదల**

**ఇంకా రెండు నెలల జీతం పెండింగ్ ఉంచిన ప్రభుత్వం**

**వార్త ఎఫెక్ట్**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 11:**

వార్త పత్రిక కథనంకు రాష్ట్ర ప్రభుత్వం కదిలివచ్చింది. ఈపంచాయితీ ఆపరేటర్లకు గత 5నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనలపై బుధవారం వార్తపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా సంచికలో ప్రచురించిన "వేతనాలో మహాప్రభు" అనే కథనంకు రాష్ట్ర అధికారయంత్రాంగం దిగివచ్చింది. 5నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈ పంచాయితీ ఆపరేటర్లకు సంబంధించిన 3నెలల వేతనాలను ఆయా గ్రామపంచాయితీల ఖాతాల్లో విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1500 మంది ఆపరేటర్లకు ప్రభుత్వం వేతనాలు విడుదల చేయడంతో కాస్త ఊరట లభించింది. 5నెలలకు గాను 3నెలల జీతం మాత్రమే విడుదల చేసిన ప్రభుత్వం మరో రెండు నెలల జీతం పెండింగ్‌లో ఉంచింది. వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చేసిన వార్త ప్రతికకు ఈ పంచాయితీ ఆపరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ట్స్‌కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్గా డాక్టర్ దామెర బిక్షపతి ఎన్నిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 11 (ప్రభాతవార్త):**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దామెర బిక్షపతిని ఆర్ట్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్‌గా బుధవారం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అధ్యాపకుల సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ క్లబ్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి, డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, డాక్టర్ బండి శీను, డాక్టర్ పి.రమేష్, డాక్టర్ టి.శేషు, డాక్టర్ చందులాల్, డాక్టర్ విజయ్, డాక్టర్ మంతిని శంకర్, డాక్టర్ కె.లక్ష్మీనారాయణ, డాక్టర్ బి.సదానందం, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ హరిశంకర్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కుమార్, డాక్టర్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ నిర్ణయం చట్ట విరుద్ధం

**ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా. తిరుణహరి శేషు**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 11 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను విచారించి పార్టీ మారారు అనటానికి ఆధారాలు లేవని వారిపై అనర్హత వేటు వేయకపోవటం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి వ్యతిరేకంగా ఉన్నాయని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తిరుణహరి శేషు అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేదాకా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకపోవటం, అలాగే పార్టీ మారారు అనే బలమైన ఆధారాలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకపోవటంతో స్పీకర్ నిర్ణయం భవిష్యత్తులో పార్టీ ఫిరాయింపులను మరింత ప్రోత్సహించే విధంగా ఉన్నదనే అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్ద కాలంలో 60మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే ఏ ఒక్క శాసనసభ్యుడిపై కూడా అనర్హత వేటుపడకపోవడం శోచనీయమన్నారు.

## యూత్ పార్లమెంట్‌కు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 11 (ప్రభాతవార్త):**



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థి విగ్నేష్ రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంటుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ రెహ్మాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందర్, డాక్టర్ శ్రీలత పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు విగ్నేష్‌ను అభినందించారు.

## పది పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రాబోయే పరీక్షలకు ఒక ప్రణాళిక ప్రకారం క్రమబద్ధంగా చదివి సిద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పరీక్షలు అంటే భయం లేకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మీరు చదివిన అంశాల మీదనే పరీక్ష ఉంటుందని భయపడితే తడబాటుకు గురవుతారని ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని సూచించిఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో గురువారం నేడు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులతో శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మండలాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధుల నమోదు ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు ముందుగానే శ్రీనివాస ఫంక్షన్ హాలుకు చేరుకుని కౌంటర్ల వద్ద ప్రజాప్రతినిధుల పేర్లు నమోదు చేసే ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. శిక్షణా కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్నందున వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రామచంద్రునాయక్ పరామర్శ

**మహబూబాబాద్/కురవి, మార్చి11, (ప్రభాతవార్త):**



మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం జుజురు తండాకు చెందిన ఉప సర్పంచ్ దరావత్ శరత్ మాతృమూర్తి మరణించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌నాయక్, కురవి మండలపార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, సీరోలు మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, డోర్నకల్ కన్వీనర్ బండిశ్రీను, ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ వీరన్ననాయక్, మాజీ ఆలయ చైర్మన్ రాముడనాయక్, తుకారాంనాయక్, మొద్దులగూడెం సర్పంచ్ ప్రవీణ్, జుజురుతండా సర్పంచ్ శిరీషమధు, బానోత్ శ్రీరామ్, తిరుపనాయక్, వెంకటేష్‌నాయక్, బానోత్ రవినాయక్, రాముడనాయక్, మోతిలాల్, మాన్సింగ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేవారు ట్రాఫిక్ నిబందనలు పాటించాలి

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ క్రైమ్, మార్చి11, (ప్రభాతవార్త):**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, డిఎస్పీ తిరుపతిరావు సూచనల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చేవారు, కార్యాలయంలో పనిచేస్తున్న వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల వారు సీటబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబందనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్, టౌన్ ఎస్సై షాకీర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

